## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 272 | కర్నూలు | గురువారం, 15 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# వైకాపా నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేం

- వైకాపా ముఖ్యనేతలు తెదేపాకు టచ్‌లోకి వస్తున్నారు
- తెదేపా అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి,ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

వైకాపా ముఖ్యనేతలు తెదేపాకు టచ్‌లోకి వస్తున్నారని.. అలాగని ఆ పార్టీ నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేమని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నీ ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఉండవల్లిలోని నివాసంలో పలువురు పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రా.. కదలిరా.., లోకేశ్ శంఖారావం సభలతో పాటు వివిధ రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పార్టీ నేతలు యనమల, నిమ్మల, అనగాని, గొట్టిపాటి, కంభంపాటి పాల్గొన్నారు. "పొత్తులు, చేరికల వల్ల పార్టీలో కష్టపడిన నేతలకు నష్టం జరగకూడదు. వారి భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. దానికే అధిక ప్రాధాన్యత ఇస్తాం" అని తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అంశంపైనా చంద్రబాబు వద్ద పార్టీ నాయకులు ప్రస్తావించారు. చంద్రబాబు స్పందిస్తూ.. "రాజ్యసభ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిని పోటీకి నిలబెట్టే ఆలోచన లేదు"అని చెప్పారు.



## రణరంగమైన రైతుల 'ఢిల్లీ చలో'



తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్క చేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. - శ్రీచక్ర, న్యూఢిల్లీ

2

## రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది

**మంత్రి బొత్స సత్యనారాయణ**

**అమరావతి :** విభజన చట్టంలోని అంశాలను సాధించడమే తమ పార్టీ విధానమని, రాష్ట్రానికి చట్టపరంగా రావాల్సిన వాటి గురించే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "హైదరాబాద్.. పదేళ్లపాటు ఉమ్మడి రాజధాని అన్నారు. పదేళ్లు పూర్తయ్యాక రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది. పాలనా రాజధానిగా విశాఖను చేద్దామంటే అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల బకాయిలపై మంత్రి స్పందిస్తూ.. గత ప్రభుత్వాలు ఎప్పుడూ బకాయిలు పెట్టలేదా? అని ప్రశ్నించారు. ఉద్యోగులు సమ్మెకు వెళ్లకూడదని తాము కోరుకుంటున్నామన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు.

## వైసీపీలో మొదలైన సంప్రదింపుల పర్వం

**అమరావతి, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

ఓ వైపు రాజ్యసభ ఎన్నికలు.. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తమవ్వాల్సిన సమయంలో.. టికెట్లు కోల్పోయిన ఎమ్మెల్యేల అసంతృప్తి వైకాపా పెద్దలకు ఇబ్బందికరంగా మారింది. రాజ్యసభకు సంబంధించి రాష్ట్రంలో మూడు ఖాళీలకు జరుగుతున్న ఎన్నికల్లో వైకాపా ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దించింది. ఒకవేళ తెదేపా అభ్యర్థిని పోటీ పెడితే ఎక్కడ అసంతృప్త ఎమ్మెల్యేలు తమకు చుక్కలు చూపిస్తారోననే ఆందోళనలో ఉన్న వైకాపా పెద్దలు కొన్నిరోజులుగా ఆయా ఎమ్మెల్యేలతో బృందాలుగా, వ్యక్తిగతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నెల 8న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కొందరు అసంతృప్త ఎమ్మెల్యేలతో మాట్లాడి వారిని ఊరడించే ప్రయత్నం చేశారు. 'కోపమెందుకు.. రండి కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం' అంటూ వారిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఆయన ఆహ్వానం మేరకు మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం సీఎం కార్యాలయానికి వచ్చి జగన్‌ను కలిసి మాట్లాడారు. ఆయన సిటింగ్ స్థానమైన ఆలూరులో మరో సమన్వయకర్తను నియమించారు. జయరాంను కర్నూలు లోక్‌సభ స్థానానికి మార్చారు. కానీ, తాను ఆలూరులోనే



కొనసాగుతానని ఆయన పట్టుబట్టారు. సీటు మార్చినప్పటి నుంచి పార్టీకి అందుబాటులో లేకుండాపోయారు. ఈ నేపథ్యంలో సీఎం ఆయన్ను పిలిపించి మాట్లాడారు. అయితే సీఎం ఏం చెప్పారు.. అందుకు జయరాం సమ్మతించారా.. అనే విషయాలు బయటకు రాలేదు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని కూడా సీఎం ఆహ్వానించారు. ఆయన కలుస్తారా.. లేదా అనేది తేలాల్సి ఉంది. ఉమ్మడి విజయనగరం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సీఎంను వేర్వేరుగా కలిసి టికెట్ల గురించి మాట్లాడారు. పలమనేరుకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని శ్రీనివాసులు కోరారు.

## పాకిస్థాన్ ప్రధానిగా షహబాజ్ షరీఫ్

**లాహోర్, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. తమ పార్టీ ప్రధాని అభ్యర్థిగా షహబాజ్ షరీఫ్ (72)ను నామినేట్ చేసింది. దీంతో షహబాజ్ మరోసారి పాకిస్థాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాలుగోసారి పాక్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ (74) బాధ్యతలు చేపడతారని అంతా ఊహిస్తున్న వేళ ఈ షాకింగ్ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి మరియం ఔరంగజేబు ఎక్స్(ట్విటర్)లో



వివరాలు వెల్లడించారు. తమ పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ తన సోదరుడు షహబాజ్ షరీఫ్‌ను ప్రధాని పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇక నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్ (50)ను పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పీఎంఎల్-ఎన్ ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన పలు రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా నవాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి నిర్ణయాల వల్ల పాకిస్థాన్ సంక్షోభాల నుంచి బయటపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీతో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!

**విజయవాడ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర):**

ప్రధాని మోడీ ఇప్పుడు దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేత. పదేళ్ళ క్రితం ప్రధాని పదవిని అలంకరించిన నాటి నుంచి ఆయన అంతకంతకు శక్తివంతుడవుతున్నారు. ఇదే సమయంలో ఇంటా బయట ఆయనంటే గిట్టని నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ జాబితాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఒకప్పుడు తనను అరెస్ట్ చేస్తా అన్న చంద్రబాబును మెడీ అంత సులభంగా మరిచిపోరు. కానీ కొన్ని రాజకీయల లెక్క దృష్ట్యా 2014లో బాబుతో కలిసి మోడీ ఎన్నికలకు వెళ్లారు. నిజానికి అప్పుడే పక్కన పెట్టాలి. కానీ ఎందుకనో, ఎవరి ప్రోద్బలమో, వత్తిడో, మొత్తానికి కలిసి వెళ్లారు. దాని నుంచి చంద్రబాబు బాగానే లాభపడ్డారు. ఆంధ్రలో కమలం



పార్టీకి తనకంటూ పెద్దగా బలం లేదు. కానీ దానితో పొత్తున్న ప్రధాన పార్టీ గెలుపు అవకాశాలను అది మెరుగుపరుస్తుంది. 2014లో అదే జరిగింది. కానీ మోడీ వ్యవహార శైలి ఏమిటి అనేది తరువాత అర్థమైంది బాబుకు. దాంతో చంద్రబాబు, ఆయన రాజకీయ పార్ట్నర్ పవన్ కళ్యాణ్ భాజపా మీద విరుచుకుపడి బంధాన్ని తెంచుకున్నారు. ఐతే, వారు ఊహించని విధంగా 2019లో జగన్ సిఎమ్ అయ్యారు. మోడీ వద్దనుకంటే జగన్ వచ్చాడు. దాంతో పవన్ మళ్లీ బీజీపీతో భాయి భాయి అంటూ చేయి కలిపారు. బాబు కేసు మాత్రం అప్పటి నుంచి

(మిగతా2లో..)


## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,

అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :

రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

# బుల్డోజర్ సంస్కృతిని తీవ్రంగా తప్పు పట్టిన ఆమ్నెస్టీ

కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్థనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేతపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు? పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్థకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు. ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!

# బీజేపీతో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!

(మొదటి పేజీ తరువాయి..)

బీజేపీ వద్ద పెండింగ్‌లో ఉంది. చంద్రబాబు ను భాజపాకు మళ్లీ దగ్గరకు చేసేందుకే పవన్ చేయని ప్రయత్నం లేదు. కానీ, గడచిన నాలుగున్నర ఏళ్లలో బీజేపీ కేంద్ర నాయకత్వం -జగన్ మధ్య కెమిస్ట్రీ బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల బాబుతో కలిసే అవసరం బీజేపీకి ఏమాత్రం కనిపించలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారింది. జగన్‌కు గడ్డుపరిస్థితులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే గెలిచినా ఓడినా జగన్ కేసుల భయంతో మోడీకి దూరంగా వెళ్లరు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తారు. అందువల్ల జగన్ మోడీతోనే వుంటారు. కానీ మోడీ పవర్ లోకి రావడంతో కాస్త అటు ఇటు ఏమన్నా అయితే ఆ చాన్స్ కూడా తీసుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదు. బెంగాల్ లో మమత ను కాంగ్రెస్ తెగ్గొట్టారు. బీహార్ లో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఏపీ వంతు. చంద్రబాబు ప్రస్తుత కాంగ్రెస్ కూటమిలో లేరు. కానీ ఎన్నికల తరువాత ఏం జరుగుతుందో తెలియదు. అందుకే ముందే దగ్గరకు తీసే ఆలోచనలో బీజేపీ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తం మీద ఇన్నాళ్లూ మోడీని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం కేడర్ ఇప్పుడు దానికి మద్దతుగా నిలవక తప్పదు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారని, రాజధాని రైల్వే లైన్ కు వెయ్యి రూపాయలు ఇచ్చారని మండిపడిన నోటితోనే ఇప్పుడు ప్రజలను బీజేపీ కోసం ఓటు అడగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కలయిక ఇప్పుడు బాబుకు ఏ మేరకు మేలు చేస్తుంది అనేది ప్రశ్నార్థకమే!

# మేడారం భక్తులకు ఇంటికే ప్రసాదం!

**హైదరాబాద్, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**




మేడారం జాతర ప్రసాదాన్ని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే ఇంటికి పంపుతామని ఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు దేవాదాయశాఖతో సంస్థ లాజిస్టిక్స్ విభాగం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో ఆర్టీసీకి చెందిన అన్ని కార్గో (లాజిస్టిక్స్) కౌంటర్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, బస్‌డిపోల పరిధిలో విధులు నిర్వహించే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లనూ సంప్రదించవచ్చని సూచించింది. లాజిస్టిక్స్ కేంద్రాలకు వెళ్లలేని భక్తులు పేటీఎం ఇన్‌సైడర్ పోర్టల్‌లో లేక ఆర్టీసీ యాప్‌లో ఈ నెల 14 నుంచి 25 వరకు మేడారం జాతర ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చని వెల్లడించింది. పూర్తివివరాలకు 040 69440000 నంబర్‌లో సంప్రదించాలని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

# ప్రత్యేక హెూదా గురించి ఏనాడైనా కేంద్రాన్ని అడిగారా?

- **తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్**

**అమరావతి, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

ఎన్నికల ముందు 25 ఎంపీలు గెలిస్తే దిల్లీ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామని చెప్పిన వైకాపా.. ఆ దిశగా కృషి చేసిందా? అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రశ్నించారు. మన్యం జిల్లాలో జరిగిన శంఖారావం సభలో లోకేశ్ మాట్లాడారు. వైకాపాకు 22 మంది లోక్‌సభ, 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నప్పటికీ.. ప్రత్యేక హెూదాపై ఏనాడైనా కేంద్రాన్ని అడిగారా?అని నిలదీశారు. వైకాపా నాయకులు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని.. అసలు ఆ పార్టీలోనే సామాజిక అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఎన్నికల వేళ సీఎం జగన్ ఇప్పటివరకు 63 మంది ఎమ్మెల్యేలు, 16 మంది ఎంపీలను బదిలీ చేశారన్నారు. వారిలో 90 శాతం మంది బీసీ, ఎస్సీ నాయకులే ఉన్నారని లోకేశ్ ఆరోపించారు.

# అలాంటి ప్రచారంలో సజ్జల దిట్ట

- **'పొన్నూరులో ఫామ్-6 దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు?**
- **మంగళగిరికి ఓటు బదిలీకి ఫామ్-8 దరఖాస్తు చేయాలి కదా?**
- **తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర**

**అమరావతి, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు రెండుచోట్లా ఓటుహక్కు ఉండటం విమర్శలకు తావిస్తోన్న విషయం తెలిసిందే. సజ్జల, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు భార్గవ్‌రెడ్డి, కోడలు నవ్యకు మంగళగిరి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్నట్లు తేలింది. దీనిపై తాజాగా తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తీవ్రంగా స్పందించారు. "పొన్నూరులో ఫామ్-6 (కొత్తగా ఓటు హక్కు కోసం) దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు? మంగళగిరికి ఓటు బదిలీ కోసం ఫామ్-8 దరఖాస్తు చేయాలి కదా? ఉన్న ఓటును బదిలీ చేసుకోకుండా కొత్తగా ఫామ్-6 ఎందుకు పెట్టారు? రెండు చోట్ల దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు?ఇలా చేయడం నేరం కాదా? చట్టప్రకారం శిక్షార్హులు కాదా? అడ్డంగా దొరికిపోయాక ఫామ్-7 బయటపెట్టడం విడ్డూరంగా ఉంది. గోబెల్స్ ప్రచారంలో ఉత్తమ అవార్డు సజ్జలకే దక్కుతుంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేయడంలో ఆయన దిట్ట. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)కి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరతాం" అని ధూళిపాళ్ల తెలిపారు.

# రణరంగమైన రైతుల 'ఢిల్లీ చలో'

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి. పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరియాణాలోని జింద్ వద్దా కర్షకులు ముందుకు వెళ్లకుండా రహదారిపై కాంక్రీటు స్లాబులు, ఇనుప మేకులు, ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేశారు. అయినా వెనక్కి తగ్గని రైతులపై బాష్ప వాయుగోళాలను ప్రయోగించారు. శంభువద్ద జరిగిన ఘర్షణలో డీఎస్పీసహా 24మంది పోలీసులు గాయపడ్డారు. వారిని అంబాలాలోని ఆసుపత్రికి తరలించారు. 60 మంది రైతులూ గాయపడ్డారు. హరియాణాలో 64 కంపెనీల పారా మిలిటరీ బలగాలను, 50 కంపెనీల పోలీసులను మోహరించారు. పంజాబ్‌వైపు నుంచి హైవే మార్గం ద్వారా ఢిల్లీలోకి ప్రవేశించే రైతులను అడ్డుకునేందుకు అంబాలా-శంభు సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన భారీ సిమెంటు దిమ్మెలను గ్రామస్థులు, రైతులు సోమవారం రాత్రి తొలగించారు. జాతీయ రహదారులపై అడ్డంకులను తొలగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై కేంద్రంతోపాటు పంజాబ్, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలకు పంజాబ్, హరియాణా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘ్ సభ్యులు దేశ రాజధానికి ట్రాక్టర్లలో బయలుదేరారు. తాము సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండానే ఢిల్లీ చలో చేపడతామని తెలిపారు. చర్చల్లో కేంద్ర మంత్రుల నుంచి సానుకూల నిర్ణయాలు ఏమీ రాలేదన్నారు. భద్రత పేరుతో హరియాణా, పంజాబ్ ప్రజలను వేధిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. పంజాబ్, హరియాణా సరిహద్దులను అంతర్జాతీయ సరిహద్దు మాదిరి మార్చేశారని విమర్శించారు. తాము ప్రభుత్వంతో చర్చలకు ఇప్పటికీ సిద్ధమేనని తెలిపారు. ఇదిలావుంటే, సంబంధిత వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరపకుండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని తొందరపడి తీసుకురాలేమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా తెలిపారు. ఎంఎస్‌పీ గ్యారంటీకి సంబంధించిన డిమాండుపై రైతులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ నిరసనను అప్రతిష్ఠ పాలు చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను హెచ్చరించారు. రెండు రౌండ్ల చర్చల్లో కర్షకుల అనేక డిమాండ్లను అంగీకరించామని, కొన్ని అంశాలపై ఇంకా ఒప్పందం కుదరలేదని కేంద్ర మంత్రి చెప్పారు. మరోవైపు, బవానా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా ఉపయోగించేందుకు కేంద్రం చేసిన ప్రతిపాదనను ఢిల్లీ ప్రభుత్వం తిరస్కరించింది. రైతులను అరెస్టు చేసి జైల్లో వేయడాన్ని అంగీకరించబోమని, ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని ఢిల్లీ హోం మంత్రి కైలాశ్ గెహ్లాట్ లేఖ రాశారు. ఇక, ఢిల్లీలో ప్రవేశించే సరిహద్దుల్లో భారీగా మోహరించిన పోలీసులు పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముళ్ల కంచెలను, కాంక్రీట్ శ్లాబ్‌లను, టైర్లను అడ్డుగా పెట్టారు. నగరంలో ట్రాఫిక్‌ను మళ్లించారు. 144 సెక్షన్ విధించిన పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గాజీపుర్ సరిహద్దు వద్ద కాంక్రీట్ బారికేడ్లతో రహదారిని మూసివేశారు. టిక్రీ సరిహద్దులనూ మూసివేశారు. పోలీసులు చేసిన భద్రతా ఏర్పాట్లతో ఢిల్లీలోకి దారితీసే మార్గాల్లో వందలాదిగా వాహనాలు నిలిచిపోయాయి. దిల్లీ నుంచి ఘాజీపుర్ మీదుగా బరేలీ, మేరఠ్, ముజఫర్‌నగర్, రిషీకేశ్, దేహ్రాదూన్, ముస్సోరి, మురాదాబాద్, నైనితాల్ వెళ్లా మార్గాల్లో వాహనాలు నెమ్మదిగా నడిచాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో ఎర్రకోటను సోమవారం రాత్రి నుంచే మూసి ఉంచినట్లు పురావస్తుశాఖ అధికారి ఒకరు తెలిపారు. మధ్య దిల్లీలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. పార్లమెంటుకు భద్రతను పెంచారు. దిల్లీలో 9 మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ప్రయాణికులను ఇతర గేట్ల నుంచి అనుమతించారు. రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, ఉద్యోగ్ భవన్, జన్‌పథ్, బారఖాంబారోడ్డు, లోక్ కల్యాణ్ మార్గ్, ఖాన్ మార్కెట్ స్టేషన్ల వద్ద ఆంక్షలు విధించారు.

# జయప్రదకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**రాంపూర్, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

ప్రముఖ నటి, మాజీ ఎంపీ జయప్రదను అరెస్టు చేయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపుర్ ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల వారెంట్ జారీ చేసింది. 2019లో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆమెపై రెండు కేసులు నమోదు కాగా, వాటి విచారణకు ఆమె హాజరు కాలేదు. దీంతో ఆమెను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ఈనెల 27న హాజరు పరచాలని ఆదేశించింది. యప్రద 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా తరఫున రాంపూర్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఈ క్రమంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ కౌమరి, స్వార్ పోలీస్ స్టేషన్లలో ఆమెపై రెండు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ప్రజ ప్రతినిధు ల కోర్టులో విచారణలో ఉన్నాయి. అయితే, విచారణలో భాగంగా అనేక సార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. ఇప్పటివరకు ఏడుసార్లు వారెంట్ జారీ చేసినా, పోలీసులు అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో న్యాయస్థానం ఆమెకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణ ఈనెల 27కు వాయిదా వేసింది.

# పుతిన్ వెనక్కి తగ్గితే హత్యచేస్తారు

- **ఉక్రెయిన్‌తో యుద్ధంలో పుతిన్ ఓడిపోడు**
- **ఎల్లన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి14(శ్రీచక్ర) :**

టెస్లా కంపెనీ ఓనర్ ఎల్లన్ మస్క్(%జుశ్రీశీఅ వీబంని%) ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఒక వేళ ఉక్రెయిన్ యుద్ధం నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెనక్కి తగ్గితే, అప్పుడు అతన్ని హత్య చేసినా ఆశ్చర్యంలేదన్నారు. సోమవారం ఓ సభలో ఎల్లన్ మాస్క్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ ఓడిపోడు అని ఎల్లన్ మాస్క్ స్పష్టం చేశారు. యుద్ధంతో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌కు మరింత సహాయాన్ని అందించడానికి అమెరికా సేనేట్‌లో బిల్లు పెట్టిన నేపథ్యంలో మస్క్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వార్‌లో పుతిన్ ఓడిపోరన్న అభిప్రాయాలను మస్క్ సమర్థించారు. ఉక్రెయిన్ గెలుస్తుందనే కల్పిత ప్రపంచంలో ఉండవద్దని పేర్కొన్నారు. బిల్లుకు మద్దతు ఇవ్వడం అంటే.. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని పొడిగించడమే అవుతుందన్నారు ఎల్లన్ మాస్క్. యుద్ధాన్ని కొనసాగించాలన్న వత్తిడి పుతిన్‌పై ఉందన్నారు. ఒకవేళ ఆయన వెనక్కి తగ్గితే, అప్పుడు ఆయన్ను హతమారుస్తారని మస్క్ పేర్కొన్నారు. 95 బిలియన్ల డాలర్ల సాయాన్ని అందించేందుకు అమెరికా సేనేట్‌లో బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. ఉక్రెయిన్, రష్యా దేశాల మరణాలు రెండు వైపులా ఆగాలని ఆశిస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఒకవేళ రష్యాలో ప్రభుత్వం మారాలని భావిస్తే, అప్పుడు దానికి తగిన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. కానీ ఆ వ్యక్తి పుతిన్ కన్నా కఠిన వ్యక్తే అయి ఉంటాడని ఆయన పేర్కొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**కర్నూలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 15వ తేదీన కర్నూలు రాక సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీన ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవని వివాహం కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గం లో ఉన్న కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ లో జరుగనున్న సందర్భంగా వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో బుధవారం ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి కలెక్టర్ హెలిపాడ్, కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు.. భద్రతా పరంగా తీసుకోవలసిన చర్యలపై ఎస్పీ కృష్ణ కాంత్, సీఎం సెక్యూరిటీ అధికారి రాజారెడ్డి తో కలెక్టర్ చర్చించారు.. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రోటోకాల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు..హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను పూర్తి చేయాలని, పార్కింగ్ కు ప్రణాళికా బద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ నాగరాజు, ట్రాన్స్కో ఎస్ ఈ ఉమాపతి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలి

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**



ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలని మండల విద్యాధికారులు సువర్ణల సునియం, రామ్మూర్తి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామ ప్రాథమిక పాఠశాలను



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, బోధన పద్దతులను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక, ఉపాధ్యాయుల డైరీ తదితర వాటిని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు కావాలని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకు భారత రత్న ప్రకటించాలి

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష డిమాండ్**

**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**



దేశ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు దేశానికి సేవలకు గుర్తింపుగా అయనకు భారత రత్న ప్రకటించాలని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష డిమాండ్ చేశారు. బుధవారం దామోదరం సంజీవయ్య 103వ జన్మదినం సందర్భంగా కర్నూలులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ 39 ఏళ్లు నిండక ముందే దామోదరం సంజీవయ్య తొలి దళిత ముఖ్యమంత్రి అన్నారు. 1964లో లాల్ బహదూర్ శాస్త్రి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వృద్ధులు, వితంతు మహిళలకు, పేదల కోసం పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చిన మొదటి వ్యక్తి అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు ఇస్తున్న పెన్షన్ పథకాన్ని దామోదర్ భరోసా గా నామకరణం చేసి అయ్యన్ను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్సి నియోగకవర్గాల్లో ఎస్సిలనే ఇంచార్జీలుగా పెట్టి రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు హరినాథ్ గౌడ్, మద్దిలేట్టి, ఖైసర్, ప్రేమ్, భార్గవ్, రఫీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

విద్యుత్ సమస్యలను గాలికి వదిలేసిన విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని బుధవారం పెద్దకడబూరులోని బస్టాండ్ ఆవరణలో ఆదోని ప్రధాన రహదారిపై రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనయ్య మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో ఏఈ ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళితే అందుబాటులో ఉండరని విమర్శించారు. ఏఈ కార్యాలయానికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు పోతాడో ఎవరికి తెలియదన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు వస్తే పరిష్కారించే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బోర్లకు కరెంటు కోసం డీడీలు కడితే అధికారులు రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చిన్నకడబూరు గ్రామంలో విద్యుత్ సమస్యలు వస్తే లైన్ ఆపరేటర్ మునెప్ప డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇదేమని పేద రైతులు అడిగితే మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే లైన్ ఆపరేటర్ మునెప్పపై విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, హనుమంతు, నాగరాజు, దస్తగిరి, వీరేష్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో 2 పోలీసు ఔట్ పోస్టుల ఏర్పాటు

**కర్నూలు రేంజ్ డీఐజీ విజయరావు**






**కర్నూలు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర):**

కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వద్ద పోలీసు ఔట్ పోస్టు, మంత్రాలయం దేవస్థానం దగ్గర ఒక టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందనీ కర్నూలు రేంజ్ డీఐజీ విజయరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఏయిర్ పోర్టు వద్ద ప్రముఖుల భద్రత, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నందు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. అదే విధంగా కర్నూలు జిల్లా మంత్రాలయం దేవస్థానంకు వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏపి ప్రభుత్వం టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు కు అనుమతి ఇచ్చింది. ఓర్వకల్లు పోలీసు ఔట్ పోస్టు, మంత్రాలయం దేవస్థానం దగ్గర టూరిస్టు పోలీసు ఔట్ పోస్టులలో భద్రత, రక్షణ పరంగా ఇన్ స్పెక్టర్ స్థాయి అధికారిని స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా తగినంత పోలీసు సిబ్బందితో 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని కర్నూలు రేంజ్ డిఐజి తెలిపారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ ఆదేశించారు. బుధవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు హౌసింగ్ ఏఈ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో మొత్తం 947 జగనన్న ఇళ్లు మంజూరు కాగా ఇందులో 436 ఇళ్లు పూర్తయినట్లు వెల్లడించారు. అలాగే ఆర్సీ కింద 38, ఆర్ఎల్ 25, బీఎల్ 171 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. లబ్ధిదారుల అనాసక్తితో 277 ఇళ్లు రద్దయినట్లు తెలిపారు. వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న 234 ఇళ్లను లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే లబ్ధిదారులకు అందించిన మెటీరియల్, బిల్లులకు సంబంధించిన వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్లు నాగన్న, మాధవి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉల్లిందకొండ గ్రామంలో 110 కోట్ల రూపాయల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**




**కర్నూలు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర):**

ఉల్లిందకొండ గ్రామంలో 110 కోట్ల రూపాయల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారని, ఇటువంటి పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి పలు జిల్లాలో శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు కర్నూలు జిల్లాలోని ఉల్లిందకొండ గ్రామంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ కు వర్చువల్ విధానం ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులు-వాణిజ్యం, మౌలిక సదుపాయాల మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబల్ సమిట్ ఇన్వెస్ట్మెంట్ అగ్రిమెంట్ ప్రకారంలో భాగంగా కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం ఉల్లిందకొండ గ్రామంలో సుమారు 110 కోట్ల రూపాయల పెట్టుబడితో 20 ఎకరాల విస్తీర్ణంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ పరిశ్రమ స్థాపనకు మంత్రి వర్చువల్ విధానం ద్వారా భూమి పూజ చేశారన్నారు. రాష్ట్రంలో తొలి దశలో కర్నూలు జిల్లాతో పాటు కాకినాడ, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు వంటి ప్రాంతాలలోని 8 స్థానాల్లో 1,024 కోట్ల రూపాయల పెట్టుబడితో 302 ఎకరాల విస్తీర్ణంలో కంప్రెస్డ్ న్యాచురల్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ లను ఏర్పాటు చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. సేంద్రీయ, వ్యవసాయ ముడి పదార్థాలతో ( %=ఘ్ష వీఫ్వతీఱఖ్రీ% ) కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త మృతదేహాన్ని పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి



**కల్లూరు, ఫిబ్రవరి 14(శ్రీచక్ర):**

ఓర్వకల్లు మండలం లోద్ధిపల్లే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కర్రెన్న కుమారుడు దేవరాజు నిన్న బైక్ అక్సిడెంట్ లో మృతి చెందడంతో పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి పరామర్శించారు.

# అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దాం

**ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిక్కన్న**

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**



అవినీతి, అక్రమాలు లేని సమాజం నిర్మించేందుకు కృషి చేద్దామని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరులోని ప్రెస్ క్లబ్ నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు ఆధ్వర్యంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన జె పీ పెద్ద ఎల్లప్ప, బొగ్గుల తిక్కన్నను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పాలనలో పారదర్శకత, జవాబుదారితనం ఉండేలా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో సమాచార హక్కు చట్టాన్ని భారతదేశం నందు అమలు పరిచిందని, పరిపాలన వ్యవస్థలో అధికార యంత్రాంగం పారదర్శకంగా జవాబుదారీగా సేవలంది చేందుకుగాను చేసిన పనులు వివరాలు రికార్డులను తనిఖీ చేసుకునే అధికారాలను పౌరులకు సమాచార హక్కు చట్టం కట్టిపెట్టిందని తెలిపారు. అలాగే కర్నూలు జిల్లాలో ఫోరం ఫోర్ ఆర్టీఐ జిల్లా కమిటీని ఆదర్శంగా తీసుకొని జిల్లాను మొత్తం అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోహాను, సూగూరు భాస్కర్, పెద్దయ్య పిఈటి దుబ్బన తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల విజేతలకు అభినందన



**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 9 నుండి 11 తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను రాజ్యసభ మాజీ సభ్యులు టీ.జీ వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా టీజీవీ స్వగృహం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన జిల్లాకు జాతీయ స్థాయి కరాటే పోటీలలో పతకాలను చిన్నారులు సాధించారని ఇంతటితో ఆపకుండా రోజు సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలన్నారు. అనంతరం విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ టి.శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవంలో పాల్గొన్న గౌరు దంపతులు



**కల్లూరు ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర, గ్రామ దేవరా మహోత్సవం లో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఇన్చార్జ్ గౌరు చరిత రెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్రీ గౌరు వెంకట రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవి జయనాగేశ్వరా రెడ్డి , గ్రామ నాయకులు ఇవి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, పాణ్య%శీ% తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, గ్రామ నాయకులు ఇద్ధం శ్రీకాంత్ కరీం,తదితరులు పాల్గొన్నరు

## అట్టహాసంగా శ్రీ సీతారాముల ధ్వంజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం





**పెద్దకడబూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల దేవాలయం వద్ద ద్వజస్థంభము మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం గ్రామ పురోహితులు, గ్రామ పెద్దల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభమయింది. ఈ సందర్భంగా శ్రీ సీతారాములకు పురోహితులు జలాభిషేకం, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘ శుభ పంచమి గురువారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజస్తంభం మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవం జరుగనున్నట్లు గ్రామ పురోహితులు తెలిపారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కృపాశీర్వాదములు పొందాలని కోరారు.

## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారు

**న్యూఢిల్లీ :** ప్రపంచానికి పచ్చని , స్వచ్ఛమైన , సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. యూఏఈలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా బుధవారం రెండోరోజు మోడీ పర్యటన కొనసాగుతోంది. దుబాయ్‌లో జరిగిన ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ ప్రసంగించారు. ప్రపంచానికి స్వచ్ఛమైన, ఆకుపచ్చ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని మోడీ నొక్కి చెప్పారు.అలాగే ప్రపంచానికి అంటువ్యాధులు లేని ప్రభుత్వాలు అవసరమని స్పష్టం చేశారు. భారతదేశంలోని ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని చెప్పుకొచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరిగిందని.. బీజేపీ యొక్క ఉద్దేశం.. నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉందని తెలిపారు.

## దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు




**కడప సిటీ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య ఆధ్వర్యంలో కడప ప్రాంతీయ కాంగ్రెస్ ఆఫీసులో స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. దామోదరం సంజీవయ్య (14 ఫిబ్రవరి 1921 – 7 మే 1972) ఒక భారతీయ రాజకీయ నాయకుడు, 11 జనవరి 1960 నుండి 12 మార్చి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ 2వ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. సంజీవయ్య భారత రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి. 1962లో సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ నుండి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడయిన తొలి దళిత నాయకుడు. దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మాలదాసు కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. అతను మునిసిపల్ స్కూల్లో చదువుకున్నాడు. అతను 1948లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని తీసుకున్నాడు. విద్యార్థిగా ఉన్నప్పటికీ, అతను భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. దామోదరం సంజీవయ్య ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా ఉన్నారు. అతను 1950–52 తాత్కాలిక పార్లమెంటు సభ్యుడు. 9 జూన్ 1964 మరియు 23 జనవరి 1966 మధ్య లాల్ బహదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో కార్మిక మరియు ఉపాధి మంత్రిగా ఉన్నారు. 1970లో ఆక్స్ఫర్డ్ మరియు ఐ బి హెచ్ పబ్లికేషన్స్ సే ప్రచురించబడిన భారతదేశంలోని కార్మిక సమస్యలు మరియు పారిశ్రామిక అభివృద్ధిపై ఒక పుస్తకాన్ని వ్రాసాడు. ఆయన వితంతువులు, వృద్ధులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు, ఆంధ్రప్రదేశ్లో లలిత కళా అకాడమీని స్థాపించారు, భారతదేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ముఖ్యమంత్రి, అవినీతి నిరోధక శాఖ ట ఏ సి బి ఊ కార్యాలయాన్ని ప్రవేశపెట్టారు, కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె వంటి నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేశారు. కర్నూలు జిల్లాలోని ఆత్మకూర్ సమీపంలోని వంశధార, పులిచింతల, వరదరాజుల స్వామి ప్రాజెక్టు,ఆయన 1950లో సంజీవయ్య దళిత ఉపాధ్యాయురాలు కృష్ణవేణిని వివాహం చేసుకున్నారు. వారికి పిల్లలు లేరు. సంజీవయ్య ఖాళీ సమయాల్లో తెలుగులో సాహిత్య వ్యాసాలు, కవిత్వం రాశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ తులసి రెడ్డి, కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, సూర్యుడు, వేణుగోపాల్, ఆఫీస్ కార్యదర్శి సుధాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో 16న కాంగ్రెస్ పార్టీ రాయలసీమ స్థాయి సమావేశం



**కడప సిటీ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

రాయలసీమ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు 16వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ప్రత్యేక సమావేశం ఉంటుందని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు విలేకరుల సమావేశంలో తెలిపారు. పైన తెలిపిన కడప జిల్లాకు సంబంధించిన వారందరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారు నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ధ్రువ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- **పకడ్బందీ భద్రతతో విధులు నిర్వహించాలి**
- **కర్నూలు జిల్లా ఎస్పీజి. కృష్ణకాంత్**

**కర్నూలు ఫిబ్రవరి 14(శ్రీచక్ర) :**





ఈ నెల 15వ తేదీన కర్నూలు – కోడుమూరు రోడ్డు లో ఉన్న కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ హాలులో ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవడు వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లో ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ దిశా, నిర్దేశం చేసి అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సిఎం కాన్వాయ్ రిహార్సల్స్ పరిశీలించారు. ప్రవేశ, నిష్క్రమణల దగ్గర యాక్సెస్ కంట్రోల్ వారు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు, రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి గారి పర్యటన ఏర్పాట్లలో భాగంగా హెలిప్యాడ్, కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ను జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్దీకరణ , ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, సీఎం సెక్యూరిటీ అధికారి రాజారెడ్డి , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, డిఎస్పీలు, సిఐలు ఉన్నారు.

## ప్రజలు నిజానిజాలు తెలుసుకుని ఓటు వేయాలి

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**




ప్రజలు నిజా నిజాలు తెలుసుకొని ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అమ్మవారి శాలలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహిస్తున్నామని, ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైసీపీ అధ్యక్షుడు కడప మేయర్ సురేష్ బాబు, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి హాజరవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలంతా కూడా భాగస్వాములై మరోసారి తనను మరోసారి ఎమ్మెల్యే గా లక్ష ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఇంటికి వైసీపీ సంక్షేమం, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తాను అభివృద్ధి చేసి వుంటే, ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి వుంటే తనకు ప్రజలు మద్దతుగా నిలవాలని సూచించారు. టిడిపి నాయకులు తాను చేసిన అభివృద్ధిని కాకుండా తాను అవినీతి పరుడని ఆరోపిస్తున్నారన్నారు. ప్రజలు నిజానిజాలు గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ..




- **శబరినది వంతెన,ప్రధాన రహదారులు గుంతలమయం**
- **పట్టించుకోని అధికారయంత్రాంగం**
- **చింతూరు డివిజన్‌లో ఆర్అండ్‌బి శాఖ అధికారులు ఉన్నారా? లేరా?**

**చింతూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

మండల కేంద్రం చింతూరు లోని శబరినది వంతెన పై ఉన్న గుంతలు,ప్రధాన రహదారుల పై ఉన్న గుంతలను చూసి వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు.ఈ రహదారుల పై ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకోవడం, గాయాలు పాలవడం పై వాహనదారులు అధికారుల అలసత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.రహదారుల దుస్థితిని చూసి వాహనదారులు ఇదేం ఖర్మ రా బాబు అంటూ నిట్టూర్చుతున్నారు.చింతూరు శబరినది పై నిత్యం వందలాది చిన్న,పెద్ద వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి.బ్రిడ్జి పై ఏర్పడి ఉన్న గుంతలను చూసి వాహనదారులు అవాక్కవుతున్నారు.బ్రిడ్జి పై ఇంత పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తుండడం పై వాహనదారులు,ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈ గుంతలను చూసి అధికారుల తీరు పట్ల సిగ్గు సిగ్గు అంటూ ప్రయాణికులు నెత్తినోరు కొట్టుకుంటున్నారు.ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్న అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం భావ్యం కాదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ప్రధాన రహదారులు సైతం అక్కడక్కడ గుంతలమయం కావడంపై ప్రయాణికులు,వాహనదారులు భయాంధోళనకు గురవుతున్నారు.ఈ ప్రధాన రహదారుల గుండా ప్రయాణించేటప్పుడు ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా శబరివంతెన పై గుంతలు, ప్రధాన రహదారుల పై గుంతలు ఈ విధంగా ఉంటే గ్రామాల్లోని రహదారుల దుస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది.అసలు చింతూరు డివిజన్‌లో ఆర్ అండ్ బి శాఖ కు చెందిన అధికారులు ఉన్నారా? లేరా? అని ప్రయాణికులు,వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.రహదారుల దుస్థితి ఈ విధంగా ఉంటే ఉన్నతాధికారులు సంబంధింత శాఖ అధికారుల పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వాహదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా శబరి వంతెన పై ఉన్న గుంతలను,ప్రధాన రహదారుల పై ఉన్న గుంతలను తక్షణమే మరమ్మత్తులు చేయాలని వాహనదారులు,ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బడుగు, బలహీనవర్గాలకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

బడుగు, బలహీనవర్గాలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేశారని తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 139 వెనుకబడిన కులాల వారిని 56 కార్పోరేషన్లుగా విభజించి వాటికి ఛైర్మన్లుగా పవర్ లేని పదవులు కట్టబెట్టి సామాజికన్యాయం చేసామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గడచిన ఐదేళ్ళ కాలంలో ఏ ఒక్క బి.సి. కులానికి సంబంధించిన కార్పోరేషన్ కు ఎన్ని నిధులు మంజూరు చేసాడో మన బి.సి.లంతా గమనించాలని వివరించారు. వెనుకబడిన తరగతులకు సమున్నత స్థానం కల్పిస్తామని గత ఎన్నికల ముందు బి.సి. డిక్లరేషన్లో పదవులు, కాంట్రాక్టులు యాభైశాతం వరకు బి.సి.లకు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఎక్కడైనా పనులు యిచ్చారా అని, కనీసం ఆ జీ.వో. అమలుచేసారా అని ప్రశ్నించారు. మాటకు ముందు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బి.సి., నా మైనారిటీ అంటూ మాయమాటలు చెప్పి బడుగు, బలహీనవర్గాలకు నామినేటెడ్ పదవులు గానీ, కార్పోరేషన్ పదవులు గానీ, విశ్వవిద్యాలయల్లో గానీ, తిరుమల తిరుపతి దేవస్థానంలో గానీ ఎంతమందికి కీలక పదవులు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లోకసభ స్పీకర్, రాష్ట్ర శాసనసభ స్పీకర్, విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా, ఆర్టీసి, ఏపిఐఐసి, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్లుగా ప్రతిచోటా బడుగు, బలహీనవర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నియమించి రాజకీయంగా చైతన్యవంతుల్ని చేసి సామాజిక సాధికారితను అక్షరాల అమలుపరిస్తే, యీ ఐదేళ్ళపాలనలో 1082 నామినేటెడ్ పదవుల్లో 80% పైగా ఒకే సామాజికవర్గానికి కట్టబెట్టి, మిగిలిన పదవుల్లో అరకొరగా వున్న బడుగు, బలహీనవర్గాలకు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించకుండా మనపైన పెత్తనం సాగించడమే కాకుండా తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు రాబోయే ఎన్నికల్లో గెలుపు అవకాశాలు లేవంటూ కేవలం బలహీనవర్గాలనే టార్గెట్ చేస్తూ సిట్టింగ్ ఎమ్మెల్యేలైన మనకు ఈసారి టికెట్ లేదంటూ ఘోరంగా అవమానిస్తున్న ఈ ముఖ్యమంత్రిని, ఈ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు మనమంతా నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగుయువత నాయకులు సిజె.రమణ(సమర) లు పాల్గొన్నారు.

## నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

**కుక్కునూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**





కుక్కునూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్,పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మిలు హాజరయ్యారు. వీరి చేతుల మీదగా మండలంలోని 794 డ్వాక్రా పొదుపు సంఘాలకు, 7940 సభ్యులకు రూ.4 కోట్ల 10 లక్షల చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్,పోలవరం నియోజకవర్గం సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ ఈ మొత్తాన్ని మహిళల జీవనోపాధికి వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి చేబ్రోలు గీతావాణి, మండల అధ్యక్షులు కుచ్చెర్లపాటి నరసింహరాజు, ఏపిఎం, తహసిల్దార్, ఎంపీడీవో, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీరంపాలెం శ్రీబాలా త్రిపుర సుందరిపీఠంలో వసంత పంచమి వేడుకలు

**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

వీరంపాలెం శ్రీబాలా త్రిపుర సుందరిపీఠంలో వైభవంగా జరిగిన వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వీరంపాలెంలో నెలకొని ఉన్న మేధా సరస్వతి అమ్మవారి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. జ్ఞాన ప్రధాత అయిన సరస్వతి అమ్మవారు వేదస్వక ప్రతిరూపమైన దక్షిణామూర్తి ఒకరికి ఒకరు అభిముఖంగా ఉండే ఈ ఆలయం బహుళ ప్రజాదరణ పొందింది. బుధవారం ఒక్కరోజు సుమారు వెయ్యికి పైగా అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠ నిర్వాహకులు బ్రహ్మశ్రీ శ్ర గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడు తూ చిన్నారులందరికీ జ్ఞానప్రదాత సరస్వతి ఆశీస్సులతో మహోన్నతమైన జీవితం కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. విచ్చేసిన భక్తులు చిన్నారులు చేయి భక్తి ప్రపత్తులతో అక్షరాభ్యాస కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ అన్న సమారాధన నిర్వహించారు.



## రేపటి నుంచి శ్రీఅచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం

**దెందులూరు. ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**




ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 67 వార్షికోత్సవ మహోత్సవాలను ఫిబ్రవరి 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్సవాలకు కావలసిన అన్ని ఏర్పాట్లను గాలాయగూడెం ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి మహోత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు లక్షలాది మంది రానున్న నేపథ్యంలో దెందులూరు ఎస్సై స్వామి సర్కిల్ సిఐ శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు వివరాలను వారికి తెలిపారు అమ్మవారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు అలంకరణలు చేసి 16వ తేదీ శుక్రవారం రాత్రి 8 గంటలకు కైకలూరు కి చెందిన నేషనల్ అవార్డు గ్రహీత గురువు. కుమారి లక్ష్మీ జ్యోతి చే కూచిపూడి నృత్యం చేయడం జరుగుతుందని అనంతరం డాన్స్ బేబీ డాన్స్ మరియు మ్యూజికల్ నైట్ మరియు మిమిక్రీ షో నిర్వహించడం జరుగుతుందని. ఆలయ కమిటీ వారు తెలిపారు. 17వ తారీకు న రాత్రి 9 గంటలకు వెన్నెల ఆర్కెస్ట్రా తో సిని మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఉంటుందని. 18వ తేదీన సత్య హరిచంద్ర వారణాసి కాటిసీను నాటక ప్రదర్శన. 19వ తేదీన ప్రముఖ గాయకురాలు మంగ్లీ టీం సన్నీ ఈవెంట్స్ కార్యక్రమం. 20వ తేదీన శ్రీ రామాంజనేయ యుద్ధం నాటక ప్రదర్శన 21వ తేదీన రాత్రి 9 గంటలకు జబర్దస్త్ టీం ఆధ్వర్యంలో సుప్రీం ఆర్కెస్ట్రా కార్యక్రమం. 22వ తేదీన బాలనాగమ్మ మాయల పకీరు నాటకం చింతామణి నాటకం 23వ తారీకు రాత్రి 9 గంటలకు హైదరాబాద్ విజయవాడ తాడేపల్లిగూడెం వారిచే రాక్ స్టార్ ఈవెంట్ కార్యక్రమం. 24వ తేదీ 9 గంటలకు సత్య హరిచంద్ర నాటకం. మరియు 24 వ తారీకు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి వేలాదిమంది భక్తులు సమక్షంలో అంగరంగ వైభవంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా వేద పండితులు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని 25వ తేదీ వేలాదిమందికి భారీ అన్నదానం ఉదయం 11 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## జెఈఈ -మెయిన్స్ ఫలితాల్లో మోడరన్ విజయభేరి

**రామచంద్రపురం, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**



మంగళవారం ప్రకటించిన జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పోటీ పరీక్ష జెఈఈ మెయిన్స్ సెషన్ -1 ఫలితాల్లో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ కె. సుహర్షిత్ -93.88, కె. శ్రీగురుదత్త 86.88,:పి. మేఘన 86.78,:ఐ. లాస్య 84.13,:కె. తేజస్విని 82.32,:పి. లక్ష్మి దుర్గ 80.17,:ఎన్. ఎం. పి. లహరి 76.80, ఎస్. జ్యోతిక 76.57,:ఎన్. ఎస్. టి. సంతోష్ 75.98,:ఎన్. వి. డి. ప్రియాంక 73.16,ఎ. ప్రత్యూష 75.56, బి. లక్ష్మి ప్రశాంత్ 71.62,: పర్సెంటైల్ సాధించినట్లు తెలియజేస్తూ,గ్రామీణ ప్రాంతానికి సంబందించిన తమ విద్యార్థులు సాధించిన ఈ విజయం అభినందనీయం అని,జెఈఈ మెయిన్స్ సెషన్ -2కి ఈ ఫలితాలు పునాదిగా నిలిచి స్ఫూర్తినిస్తాయని ఆకాంక్ష వ్యక్తం చేసారు. అనంతరం మోడరన్ ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్.సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ నిర్ణీత సంఖ్యలో విద్యార్థులకు జెఈఈ కోచింగ్ ప్రణాళికబద్ధంగా అందజేస్తున్నామని పేర్కొంటూ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్ మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు నిర్వహించడం,నిపుణులైన ప్యాకల్టీతో ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మోడరన్ స్టాఫ్ అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్,జె.ఈ.ఈ.టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలి : ఏఐటియుసి



**కడప సిటీ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

కడప పట్టణంలోని వ్యవసాయ వ్యవసాయకార్మిక సంఘం, రైతు సంఘం బైక్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ,ఈ నెల ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కడప జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కోటిరెడ్డి సర్కిల్ సెవెన్ రోడ్స్ మీదుగా జ్యోతిరావు పూలే సర్కిల్ పాత బస్టాండ్ ఆవరణంలో కార్మిక కర్షక సంఘులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శివకుమార్ వి అన్వేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనకలింగేశ్వరావుకు తేదేపా శ్రేణుల పరామర్శ

**పెంటపాడు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**



రామచంద్రపురం గ్రామం ఎర్ర కనక లింగేశ్వరావు మాతృ మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణి ంచడంతో వారి కుటుం బ సభ్యులను తాడేపల్లి గూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పలువురు తేదేపా శ్రేణులు పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకటరావు , దాసరి అప్పన్న , గంధం సతీష్ , ఎరుబండి సతీష్, చల్లా సత్యనారాయణ , వస గణపతి, అల్లం కొట్టమలేశ్వరావు, తమ్మా పెద్దశివ , తమ్మ చిన్న శివ, పుట్ట రమేష్, రాజు, రామచంద్రపురం ,మీనవల్లూరు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# కనిగిరి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు





## పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి

ఒంగోలు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోకి పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పామూరు మండలం నుండి బుధవారం రోజున సమన్వయ కమిటీ సభ్యులు షేక్ హల్లోజి మస్తాన్ సమక్షంలో శ్యామల మౌలాలి, షేక్ హజరత్, సయ్యద్ పాచ్చ హుస్సేన్, షేక్ సుభాని, షేక్ రెహమాన్, పటాన్ ఇస్మాయిల్, షేక్ మజీద్, దాసరి హరికృష్ణ, షేక్ సుభాని, అనిత, వెగ్గలం తేజ, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, లను పార్టీ కండవాలతో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలందరినీ కోరడం జరిగిందని వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

## రా.. కదలిరా ఇంకొల్లులో సభను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే విజయ్ కుమార్



ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

రా కదలిరా ఇంకొల్లులో సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. సంతనూతల పాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి బి.ఎన్. విజయ్ కుమార్ సమాయుత్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 17 వ తేదీన ఇంకొల్లు జరగబోవు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రా కదలిరా సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. ఈ సభలో ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త పాల్గొని అధినేత రా కదలిరా సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా శ్రేణుల్లో ఉత్సాహం నింపిన కలయిక



ప్రకాశం, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

జిల్లా వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.దర్శి వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిలు కలిసి ప్రారంభించారు.పార్టీ రీజినల్ కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి నియమించబడిన తర్వాత మొదటిసారిగా మాజీమంత్రి బాలినేనితో కలిసి పార్టీ కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం.అంతకు ముందు.. ఉదయం ఒంగోలులో బాలినేని నివాసంలో బాలినేనితో భేటీ అయిన చెవిరెడ్డి ,అనంతరం ఇద్దరు కలిసి ఒకే కారులో దర్శి వచ్చారు. దీంతో పార్టీ కేడర్‌లో జోష్ నెలకొంది. దర్శి నియోజకవర్గ ఇంచార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని నేతలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించుకునేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నాయకులు మధ్య చిన్న చిన్న మనస్పర్ధలు ఉన్నా పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామన్నారు. మన నాయకుడు వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పట్టుదలతో పని చేద్దాం. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన ఎస్సై : ఎమ్ వి.శివకుమార్



చీరాల, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

చీరాల మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఈపురుపాలెం ఎస్సై ఎంవి శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా తోట వారిపాలెం, పిట్టువారి పాలెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బూత్ నంబర్ తదితర వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వివరాలను క్షుణ్ణంగా సేకరిస్తున్నామన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితులపై ఆరాధిస్తున్నామన్నారు.పోలింగ్ సమయంలో అల్లర్లకు పాల్పడే వారి వివరాలు సేకరించి వారిపై నిఘా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి చిన్నారులకు దోస్తీ ఫౌండేషన్ పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ





ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

ఒంగోలు పట్టణ దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధర్వంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే 80 మంది విద్యార్థినులకు పరీక్షలకు సంబంధించిన ప్యాడ్ పెన్ను మరియు జామెంట్రీ బాక్స్ అందచేయటము జరిగినది మహబూబ్ మాట్లాడుతూ వారు పరిక్ష లలో అధిక మార్కులు సాధించి స్కూల్ కు తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని, చదువుని కష్టం గా కాకుండా ఇష్టంగా చదవాలని వారికి సూచించారు. రాబోయే రోజుల్లో విద్యార్థినులు ఉన్నత స్థానాలకి చేరుకోవాలని మనస్పూర్తి గా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం స్కూల్ సెక్రటరీ మిత్రులు దోస్తీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొనటం జరిగినది.

## ప్రతిష్ట మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

మార్చి 23వ తేదీ శ్రీ గాయత్రీ దేవి సమేత విశ్వకర్మ శ్రీ గణపతి విశ్వేశ్వర శివలింగం అన్నపూర్ణాదేవి నందీశ్వర నాగేంద్ర స్వామి శిఖర కళాశాల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా విగ్రహ కమిటీ నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు అలానే ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ 50వేల రూపాయల అందజేశారు అలానే వాటర్ కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి 20వేల రూపాయలు చింతం శీను 20 వేల రూపాయల విరాళాలని ప్రకటించారు ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, ఆప్షన్స్ సభ్యులు చింతం శీను, గూడూరు లింకన్, కౌన్సిలర్లు సుజాత,ఏడుకొండలు, కనిగిరి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాచగుండ్ల బాల బ్రహ్మచారి, పదిరి ఆదినారాయణ, విశ్వనాథ చారి, శ్రీనివాసాచారి, ప్రకాష్ రావు, ఈశ్వర చారి,శేఖర్, పులుగోటి వెంకటేశ్వర్లు, ఆకుమల్ల బ్రహ్మం, ప్రతిపాటి బాల రంగాచారి, వేణుగోపాల చారి,విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## రా కదలిరా సభ విజయవంతం చేయుటకు విస్తృత స్థాయి సమావేశం

- టిడిపి యువ నాయకులు గౌరి అమర్నాధ్




చీరాల, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో ఈనెల 17వ తారీఖున తెలుగుదేశం పార్టీ చేపట్టిన రా కదిలి రా చంద్రబాబు సభకు మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు,చీరాల టిడిపి యువ నాయకులు గౌరి అమర్నాధ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ ప్రాంగణాన్ని తారకరామా విజయభేరి సభాస్తలిగా నామకరణం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 25 పార్లమెంటు నియోజకవర్గాలలో తలపెట్టిన రాకదిలి రా సభలలో భాగంగా చివరి సభ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధి పర్చూరు నియోజకవర్గం లో జరుగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ...గడిచిన 4.సంవత్సరాల 9నెలలో వైసిపి అరాచక ప్రభుత్వం కు చరమ గీతం పాడటం కోసం ఈ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలు,జిల్లాలోనే మిగతా అన్ని ప్రాంతాల నుండి సుమారు లక్ష మందితో రా కదిలిరా సభ జరుగుతుందని, దానికి తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని అన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయాలని కోరారు.మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...వైసిపి తట్టా బుట్ట సర్దుకుని ఇంటికి వెళ్ళటమే మిగిలిందని,తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయ దంకా మోగిస్తుందని అందులో భాగంగానే ఈ రా కదిలి రా సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, బాపట్ల, ప్రకాశం జిల్లా ప్రజలు ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గౌరి అమర్నాధ్, కనిగిరి మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్,బాపట్ల మాజీ శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నూతన ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి



ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

ప్రకాశం జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.పరమేశ్వర రెడ్డి బాధ్యతల స్వీకరణ అనంతరం బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి.పరమేశ్వర రెడ్డి కి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సమిష్టి కృషి అవసరమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె. నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కు జరిమానా జైలు శిక్ష విధించిన కోర్టు



ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కు ఒంగోలు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించారు.చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టుకి హాజరైన సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష, 95 లక్షలు జరిమానా సెకండ్ ఎఎంఎం కోర్టు విధించింది. అప్పీలు చేసుకునేందుకు నెల రోజులు కోర్టు గడువు ఇచ్చింది. 2019లో ముప్పాళ్ళ గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు వద్ద 95 లక్షలు తీసుకున్న బండ్ల గణేష్ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరుతో చెక్కు ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో విచారించి జైలు శిక్ష, జరిమానా విధించిన కోర్టు ఏడాది జైలుశిక్ష మరియు 95 లక్షలు చెక్ అమౌంట్, 10 వేలు కోర్ట్ ఖర్చులు ఖరారు చేస్తూ తీర్పుచెప్పారు.

## అనారోగ్యంతో మృతి చెందిన మందా నవదీప్ భౌతిక కాయాన్ని సందర్శించిన తాటిపర్తి



ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

అనారోగ్యంతో మృతి చెందిన మందా నవదీప్(12) భౌతిక కాయాన్ని వైసీపీ ఎర్రగొండపాలెం ఇంఛార్జి తాటిపర్తి చంద్ర శేఖర్ దర్శించి నివాళులు అర్పించారు. బుధ వారం యర్రగొండపాలెం నియోజకవర్గం కొలుకుల పంచాయితీ చెన్నారాయన పల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మందా నవదీప్ భౌతికకాయాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులు అర్పించి మట్టి ఖర్చులకు తాటిపర్తి చంద్రశేఖర్ సాయం చేశారు ఈ కార్య క్రమం లో ఎంపీపీ దొంతా కిరణ్ గాడ్,జెడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్,మండల కన్వీనర్ కోప్పర్తి ఓబుల్ రెడ్డి, మందా జాన్, మందా ఆశయ్య, ఎలివేల చెన్నయ్య. తదితరులు నాయకులు పాల్గొనడం జరిగినది.

# పుల్వామా అమరవీరులను స్మరించుకుంటూ ఎన్.బి.కే.ఆర్.ఐ.ఎస్.టి.ఎన్ సీ సీ క్యాడెట్ల ర్యాలీ

**కోట, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

2019 ఫిబ్రవరి 14 వ తేదీన జమ్మూ అండ్ కాశ్మీర్ లోని పుల్వామా జాతీయ రహదారిలో వెళుతున్న భారతీయ సైన్యంపై ఆత్మాహుతి దాడి జరిగిన ఘటనలో 40 మంది రిజర్వ్ పోలీస్ ఫోర్ సైనికులు వీర మరణం పొందారు.ఈ దినాన్ని బ్లాక్ డే గా మనం ప్రతి ఏడాది జరుపుకోవడం జరుగుతుంది.ఈ దుర్ఘటన జరిగి ఐదు సంవత్సరాలు ఆయన సందర్భంగా ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్సిసి ఆర్మీ,నేవీ కాడేట్లు జవాన్ల యొక్క త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వారికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,దేశ సేవలో వీర మరణం పొందిన సైనికులు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దేశ రక్షణలో సైనికులు చూపే నిబద్ధతను చూసి నేటితరం విద్యార్థులు స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.ఎన్సిసి నేవీ,ఆర్మీ క్యాడెట్లు,సైనికుల సేవలను త్యాగాలను స్మరించుకుంటూ విద్యానగర్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి,ఎన్సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ మాధవయ్య,సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి,శోభారాణి మరియు ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.




## రాష్ట్ర బృందం జిల్లా పర్యటన



**తిరుపతి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లాలో మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపిక కొరకు ఇద్దరు సభ్యులు గల రాష్ట్ర బృందం జిల్లాలో పర్యటించినది. ఈ బృందం ఫ్ ల్ న్ స్టేట్ కన్సల్టెంట్ బాలకృష్ణ గారి నేతృత్వంలో ప్రథమ్ ప్రాజెక్టు అసోసియేట్ కుమారి గీత తో కలసి పలు ప్రాంతాలలోని పాఠశాలలను సందర్శించడం జరిగింది. మొదట తిరుపతి జిల్లా డీఈవో శేఖర్ గారు మరియు సంక్షేమ శాఖ పిడి జయలక్ష్మితో సంప్రదించి మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపిక విధి విధానాలను వివరించడం జరిగినది.రాష్ట్రంలో 40 మోడల్ ఫౌండేషన్ స్కూల్ లను ఎంపిక చేయాల్సి ఉండగా తిరుపతి జిల్లాలో అర్బన్ ఏరియా విభాగం నుండి ఒక పాఠశాల ను ఎంపిక చేయుటకు రాష్ట్ర బృందం పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఎస్ టి వి నగర్, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఎం ఆర్ పల్లి, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల గంగమ్మ గుడి వీధి పాఠశాలలను పరిశీలించారు.ఆయా పాఠశాలల్లో పాఠశాల భవనాలు, తరగతి గదులు లభ్యత, ఫర్నిచర్ సౌకర్యాలు, ఉపాధ్యాయుల పనితనం, విద్యార్థుల ప్రతిస్పందనలు మొదలు అంశాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా విద్యా విషయక పర్యవేక్షణ అధికారి శివ శంకరయ్య మరియు తిరుపతి అర్బన్ సిడిపిఓ శ్రీమతి సుధారాణి మరియు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యం : ఎంటెక్ బాబు

- **వరదయ్యపాలెం మండలం లో టీడీపీ నుండి కాంగ్రెస్ లో చేరిన యువకులు**



**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎంటెక్ బాబు మరియు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్కే గౌస్ మొహిద్దీన్న్ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో వరదయ్యపాలెం మండలం గౌస్య నగర్ లో బూత్ కమిటీ ఏర్పాట్లు కు ప్రణాళికను సిద్ధం చేసి బూత్ స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం గ్రామస్తులు తో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ పేదవాళ్ళకి చేసిన మంచిని గుర్తు చేశారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేసిన మంచినే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో షర్మిల ని గెలిపిస్తే రాజశేఖర్ రెడ్డి పేరు నిలబెట్టేలా రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది అని, ప్రత్యేక హెూదా,కావాలంటే షర్మిల ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలందరూ కూడా హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, తబారక్, షాజహాన్,షఫీ, గ్రామస్థులు,యువత పెద్ద పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు రైతులకు సంక్షేమ పథకాలు



**బాలాయపల్లి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

ఉద్యాన పంటలు రైతులకు ప్రభుత్వం అనేక శసంక్షేమ పథకాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరద రామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మన్నూ రు గ్రామంలో కలెక్షన్ సెంటర్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతము జిల్లా వ్యాప్తంగా మామిడి పూత ఆలస్యం అవుతున్నది . దీనికి కారణం పగలు ,రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 - 12 డిగ్రీలు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పూత రావడం జరుగుతుంది కానీ ప్రస్తుతం పగలు,రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 డిగ్రీల కంటే తక్కు వుగా ఉండడం వల్ల పూత రావడం ఆలస్యం అవుతున్నది . కావున పూత రావడానికి , ఇతర పురుగు తెగుళ్ల సమస్యలు నివారించడానికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మొదటి దశలో 13. 0. 45 ం బోరాన్ ఒక గ్రాము ం మోనోక్రోటోఫాస్ 1. 6 ఎం . ల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలసిందిగా సూచించారు . అలాగే పూమొగ్గ దశ నుండి నిమ్మకాయ దశ వరకు చేపట్టవలసిన సస్యరక్షణ గురించి ఈ క్రింది ప్రట్టికలో క్లుప్తంగ తెలియచేశారు . రైతులు తప్పకుండ సూచించబడిన మందులను క్రమ పద్దతిలో వాడుకొని నాణ్యమైన పండ్లను ఉత్పత్తి చేయవలసిందిగా కోరారు ఇతర సలహాలు సూచనలకు దగ్గరలో వున్న రైతుభరోస లను లేదా ఉద్యాన అధికారులను సంప్రదించాలన్నారు. కోరడమైనది రైతులకి ఇలాంటి పథకాలు, మారెన్నో రకాలు సౌకార్యాలను ఉద్యాన శాక అందిస్తోంది అని వాటినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉద్యాన అధికారి ఆనంద్ రెడ్డి, ఆర్బికె సిబ్బంది నరసింహ, హేమంత్, రైతు సంఘం కార్యకర్తలు కిషోర్, రైతులు పాల్గొన్నారు

## పుల్వామా అమరులైన సైనికులకు ఘన నివాళులర్పించిన బీజేవైఎం

**గూడూరురూరల్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

గూడూరు నాయకులు, యువత, విద్యార్థులు మీ త్యాగం వృధా కాదు మీ ఆశయం ఆగిపోదు భారతదేశ సైనికులకు ఎప్పుడు రుణపడి ఉంటాం : బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో యువత మరియు విద్యార్థులతో కలిసి పుల్వామా అమరులైన సైనికులకు నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అటువంటి సైనికులని స్మరించుకుంటూ వాళ్లకి ఘన నివాళు లర్పించడం జరిగిందని ఆయన అన్నారు దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో పనిచేస్తున్న మన భారత సైనికులకు ఎప్పుడు రుణపడి ఉంటామని, ఈ సందర్భంగా అమరులైన సైనికులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు పట్టణ అధ్యక్షులు శివశంకర్ ,నవీన్ ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు



## కోనేటి ఆదిములంను కలిసిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వెంపల్ల కృష్ణారావు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి14 (శ్రీచక్ర) :**



రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు దలిత ఎమ్మెల్యే అభ్యర్థుల పట్ల చూపిస్తున్న నిరంకుశ పాలన నన్ను కలిచివేస్తున్నది అన్నా,సామాన్య పేద ప్రజలకు న్యాయం ధక్కడం లేదు వారికి అందుబాటులో వుండడానికి మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో పోటీలో నిలవబోతున్నాను మీ వంతు సహాయ సహకారం నాకు సంపూర్ణంగా అందివ్వాలని కోరుతున్నాను. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం మీ మీద చూపించిన కక్ష పూరిత సాధింపు చర్యకు త్వరలోనే సమధానం ఇస్తాను,అని. మాట్లాడటం జరిగింది.

## యల్లసిరి శ్రీనివాసులురెడ్డి( వైఎస్ఆర్) ద్వితీయ వర్ధంతి ఘనంగా జరుపుకున్న అభిమానులు



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

దివంగత నేత, రాపూరు మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు మాజీ జడ్పీ చైర్మన్ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి వర్ధంతి గూడూరు మండలంలోని ఆయన స్వగ్రామమైన చెన్నూరు గ్రామంలో పలువురు నాయకులు, అభిమానులు ఘన నివాళులర్పించారు ఆయన కుమారుడు యల్లసిరి సుధీర్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్, నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు శంకరయ్య తదితరులు దివంగత నేత యాల్లసిరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా జోహార్ వైయస్ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే యల్లసిరి శ్రీనివాసులురెడ్డి సేవలను స్మరించుకున్నారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కటికాల రాఘవేంద్రరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బాబు, బొమ్మిశెట్టి ఓబులేశు, యల్లసిరి అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ-పార్క్సన్ ప్యాకేజింగ్ పరిశ్రమ వితరణతో మల్లవారిపాలెం వెస్ట్‌లో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం



**శ్రీసిటీ, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీ ఎస్ ఆర్) భాగంగా శ్రీసిటీలోని పార్క్సన్ ప్యాకేజింగ్ పరిశ్రమ యాజమాన్యం మండలంలోని మల్లవారిపాలెం వెస్ట్ గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించి, అంగన్వాడీ సిబ్బందికి అందచేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్క్సన్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ సెంథిల్, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి నిరీషా, పార్క్సన్ ఫైనాన్స్ హెడ్ సంతోష్, హెచ్ ఆర్ మేనేజర్ ప్రభు చందర్, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, మల్లవారిపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు. నూతన భవనంతో పాటు అదే ఆవరణలోని పాత అంగన్వాడీ భవనం, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తెచ్చారు. మొత్తంగా నూతన భవనం మరియు మరమ్మత్తుల కోసం 18.5 లక్షల రూపాయలు వ్యయం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాల విద్యా వసతుల కోసం సీఎస్సార్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల పార్క్సన్ ప్లాంట్ హెడ్ సెంథిల్ ఆనందం వ్యక్తం చేశారు. గతంలోను గొల్లవారిపాలెం, తొండూరు గ్రామాలలో అదనపు తరగతి గదులు, ఇరుగుళం హైస్కూల్ లో మరుగుదొడ్లు నిర్మించినట్లు ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యులు అవుతామని చెప్పారు. వితరణ పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పార్క్సన్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. విద్య పట్ల వారికున్న శ్రద్ధ, నిబద్ధతను కొనియాడారు. మరిన్ని కంపెనీలు చురుగ్గా ఈ తరహా కార్యక్రమాలు చేసేందుకు ఇదొక ప్రేరణగా నిలుస్తుందన్నారు. శ్రీసిటీ ఫౌండేషన్ మరియు పార్క్సన్ కంపెనీ యాజమాన్యానికి మల్లవారిపాలెం గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది కృత్జ్ఞతలు తెలిపారు. గతంలో పాత అంగన్వాడీ భవనంతో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం కొత్త భవనంలో పాటు పాత భవనం కూడా మరమ్మతులకు నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ఆక్రమిత భూముల పై బిజెపి విజయం : పులిచెర్ల

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

వింజమూరు పట్టణంలోని సర్వే నెంబర్ 131, 132 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సుమారు 16 ఎకరాల 88 సెంట్లు భూమిని నివాస స్థలం లేని వారికి నిరుపేదలకు లేఔట్లు వినియోగించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచెర్ల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. వింజమూరు పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వింజమూరు పంచాయతీలోని వ్యవసాయ నిమిత్తం సర్వే నెంబర్ 131, 132 లలో భూములను తాటి చెట్లు నాగూర్ కుటుంబ సభ్యులు ప్రభుత్వం అసైన్డ్ భూములు ఇవ్వగా వీరు వారి భూములకు మరికొంత ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వింజమూరు వైఎస్ఆర్సిపి నాయకుడు తాటి చెట్ల కాలేశా దాదాపు 12 ఎకరాలు లేఔట్లు వేసి చాలామంది అమాయకులకు అమ్మి కోట్లు గడించి అటు పేద ప్రజలను ఇటు ప్రభుత్వ అన్ని మోసం చేశారని ఆయన తెలిపారు. ఈ లేఔట్ పైభాగం ఉన్న నడిమూరు, పాతూరు, నడుమూరు సీతారాముల గుడి, దాదాపు 300 ఎకరాల రైతులు భూములకు పూర్వం నుంచి దారి ఉన్న ఆ భూములను కూడా ఆక్రమించి, ఆ దారులలో కంపవేసి రైతులపై దాదాగిరి చేసి దారులు మూసేశారు. దాదాపు సంవత్సరం పైగా రైతులు బాట కోసం న్యాయస్థానంలో పోరాటం చేస్తుండగా చివరకు ప్రభుత్వం దిగివచ్చి సదరు 131 ,132 లోని లేఔట్ లను రద్దు చేస్తూ గత నెల 6 తేదీన 545/2022 రెస్యూమ్ ఆర్డర్ ను జారీ చేస్తూ సదరు భూములను నిరుపేదల కోసం కాలనీ కోసం నోడా వారికి అప్పజెడం జరిగిందన్నారు. ఈ విజయం బిజెపి, విశ్వహిందూ పరిషత్ మద్దతుతో రైతులు సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు దుర్మార్గాన్ని ఎదిరించి మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. అంతేకాకుండా సదర ప్రభుత్వ భూములను , పూర్వం నుంచి ఉన్న దారులను సర్వే చేసి రైతులకు పక్కాగా ఇవ్వాలని తాసిల్దార్ ని మండల బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా అక్రమ లేవటంలో ప్లాట్లు కొన్న అమాయకులకు తాటి చెట్ల నాగూర్, వగైరాల దగ్గర నుంచి వారికి డబ్బులు తిరిగి విప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉదయగిరి బిజెపి ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు, మండల కన్వీనర్ దేగా మధు యాదవ్, విహెచ్పి కావలి జిల్లా అధ్యక్షుడు ఎంబి శేషారెడ్డి వై వెంకటేశ్వర్లు, ఆర్వి కృష్ణారెడ్డి, మెంటా రమేష్ వెంకయ్య ,పోలిశెట్టి సత్యనారాయణ, జిల్లెల్ల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



## రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలి



**బాలాయపల్లి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలని ఎస్ టీయు జిల్లా అధ్యక్షుడు కోడూరు. రమేష్ బాబు పేర్కొన్నారు.బుధవారం తహసీల్దారు కి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్ల పరిష్కారం చేయాలి వినత పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు1. 12 వ పీటర్ సి లో మధ్యంతర భృతి (ఐఅర్) 30% తక్షణమే చెల్లించాలి.పెండింగులో ఉన్న రెండు కొత్త డీఎంకే లు (1-1-2023 %ఽ% 1-7-2023) విడుదల చేయాలి. సిపిఎస్ వారికి డీఎ అరియర్సు.. 90% నగదుగా చెల్లించాలి.జిపోఎఫ్, ఎపిజిఎల్ఐ. లోన్స్ క్లైమ్స్ ,11వ పీటర్ సీ అరియర్సు, డీఎ అరియర్సు సరెండర్ లీవ్ బకాయిలు, మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లు చెల్లించాలి.సిపీఎస్/జిపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చెయ్యాలి. 1-9-2004 కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయాలి. అన్ని నెట్ వర్క్ హస్పటల్స్ లో హెచ్ కార్డ్ ద్వారానగదు రహిత వైద్యం అందించాలి.ఉపాధ్యాయుల కు అప్రెంటిస్ విధానము రద్దు చెయ్యాలి. జి.ఓ. నెం. 117 రద్దు చేయాలి.గురుకులాలు, సొసైటీస్, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు 60 నుండి 62 సం.లకు పదవి విరమణ వయస్సు పెంచాలి.జెడ్పి యాజమా న్యములో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్ల పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి.ప్రతి నెలా 1 వ తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలి.పదవి విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలి.ఈకార్యక్రమంలో ఉపాధ్యియులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి పులిచెర్ల భారత టెలికం బోర్డ్ సభ్యులుగా నియామకం



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి జిల్లాలో బీజేపీ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం కు చెందిన ఆయన గత ప్రభుత్వంలో జడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై మండల అభివృద్ధికి కృషి చేశారు. అనంతరం ఆయన భారతీయ జనతా పార్టీలోకి వచ్చి అనధికాలంలోని నియోజకవర్గంలోనూ మరియు జిల్లాలను తన సేవలను అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయన చేస్తున్న కృషిని భారతీయ జనతా పార్టీ గుర్తించి అధినాయకత్వం ఆయనకు భారత టెలికం బోర్డ్ సభ్యులుగా నియమించారు. ఆయన నియమకంపై ముఖ్యంగా వింజమూరు మండలంలోని మరియు ఉదయగిరి నియోజకవర్గంలోనూ భారతీయ జనతా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తన తండ్రి పులిచెర్ల నాగిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఎంతోమంది నిరుపేదలకు తన సహాయ సహకారాలు అందిస్తూ ముందుకెళ్తున్నారు. అంతేకాకుండా మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం పర్యటించి తనదైన శైలిలో మద్దతు కోడగట్టారు. ఇలా అనేక విధాలుగా అటు పార్టీలోనూ ఇటు సామాజిక సేవలను తనదైన శైలిలో ముందుకు వెళ్తూ నియోజకవర్గంలోనూ మరియు జిల్లాలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి నారాయణరెడ్డి ఒక కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి అనాదికాలంలోనే నియోజకవర్గంలోనూ జిల్లాలోనూ పార్టీ అభివృద్ధికి కృషిచేసి జిల్లా ఉపాధ్యక్షులుగా అలాగే ప్రస్తుతం అధినాయకత్వం ఆయన సేవలను గుర్తించి భారత టెలికం బోర్డు సభ్యులుగా నియమించడం శుభ పరిణామం అని అన్నారు. అందువలన నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వారి యొక్క సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించుకొని ఉదయగిరి కోటపై మళ్ళీ భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని తద్వారా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వర కు , ప్రధాని నరేంద్ర మోడీ కు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల కన్వీనర్ దేగ మధు, వివిధ మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనను అభినందించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

● చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా వసంత పంచమి వేడుకలు




**మర్రిపాడు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

చుంచులూరు ఉన్నత పాఠశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు సరస్వతీ దేవి కి పలు రకాల అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం వల్ల విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు ఉచితంగా సంజీవని ఆరోగ్య రధం వైద్య సేవలు

● కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆరోగ్య రధం వైద్య సేవలు



**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని నరసింహపురం గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆరోగ్య రధం వైద్య సేవలు నిర్వహించారు. సంజీవిని ఆరోగ్య రధం ప్రారంభించి బుధవారం నాటికి 265వ రోజు మండలంలోని నరసింహపురం గ్రామంలోనీ రామాలయం నందు వైద్య సేవలు అందించారు. స్థానిక గ్రామ ప్రజలు అనారోగ్య బాధితులు వివిధ వైద్య సమస్యలు ఉన్న ప్రజలు పాల్గొని వైద్యుల సూచనల మేరకు ఉచితముగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 115 మంది గ్రామస్థులు డాక్టర్ ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. ఈ సందర్భంగా కొల్లూరు గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ సంజీవిని ఆరోగ్య రధం ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అంతేకాకుండా అన్నా క్యాంటీన్ పెళ్ళికానుక వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య ఖర్చులు అందించడం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సుభాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన కాకర్ల




**ఉదయగిరి/జలదంకి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

జలదంకి మండలం లోని గోపన్నపాలెం గ్రామమునకు చెందిన బండి కోటేశ్వరమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ, వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతున్నటువంటి విషయమును స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తమ్మినేని మనో ప్రకాష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి స్థానిక నాయకులు ద్వారా వారి కుమారుడికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొంకు మాల్యాద్రి, కల్లూరి వెంకటేశ్వర్లు ,తమ్మినేని మనో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధం



**ఉదయగిరి, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలంలోని ప్రధాన పట్టణంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్ అతిథి గృహంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. త్వరలోనే వైసిపి పార్టీ ఖాళీ కాబోతోందని తెలిపారు. జిల్లాలో పది స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని అన్నారు. నిత్యవసర వస్తువులు, కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, మద్యం ధరలు, ఇంటి పనులు చెత్త పనులు కరెంట్ చార్జీలు బస్సు చార్జీలు కరెంటు ట్రూ అప్ చార్జీలు ఇలా అనేక విధాలుగా రాష్ట్రంలో ప్రజలపై పన్నులు వేసి సామాన్య మధ్యతరగతి కుటుంబాలు మోయలేని భారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మోపుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం పై ప్రజలు విసిగి వేసారి పోయారని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఉందని తెలిపారు. వైవి సుబ్బారెడ్డి హైదరాబాదును రాజధానిగా ఉండాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షులు బయన్న యాదవ్ టి ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మా భాష, సురేష్,రాజా ,బాల అంకయ్య మస్తాన్ ,రామ్మోహన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## వెబ్ సిరీస్ ల్లో నటిస్తున్న ప్రియమణి

ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. రావణ్ చిత్రం ద్వారా హిందీ చిత్రసీమ లోకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో ఎవరే అతగాడు తో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన యమదొంగ తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నిజానికి జగపతి బాబు హీరోగా నటించిన పెళ్ళైన కొత్తలో అనే తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'యమదొంగ'లో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తెలుగు ప్రేక్షకుల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకుంది. అప్పటి వరకూ తెలుగింటి అమ్మాయిలా ఉన్న ప్రియ ద్రోణాతో గ్లామర్ డాల్ అవతారమెత్తింది. ఈ లో ఏకంగా బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. అప్పట్నుంచి మిత్రుడు, ప్రవరాఖ్యుడు, శంభో శివ శంభో, సాధ్యం, గోలీమార్, రగడ, రాజ్, రక్తచరిత్ర.. ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి ప్రశంసలు పొందింది.ఇక ఇప్పుడు పలు ల్లో కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ భామ. ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది. ఆహాలో టెలికాస్ట్ కానున్న భామాకలాపం సిరీస్ తో ప్రేక్షకులను అలరించనుంది ప్రియమణి. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## ఏడాది తర్వాత ఓటీటీలోకి 'వాలంటైన్స్ నైట్'

'30 వెడ్స్ 21ః వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న చైతన్య రావ్.. హీరోగా నటించిన చిత్రం 'వాలెంటైన్స్ నైట్'. దర్శకుడు అనిల్ గోపిరెడ్డి తెరకెక్కించిన ఈ సినిమాలో సునీల్, లావణ్య, శ్రీకాంత్ అయ్యంగార్ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాది జనవరి 26న థియేటర్లలో రిలీజ్ అయిన వాలెంటైన్స్ నైట్ సినిమాకి మంచి టాక్ వచ్చినా.. థియేటర్లలో పెద్దగా ఆడలేదు. లవ్, డ్రగ్స్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది. వాలెంటైన్స్ నైట్ చిత్రం ఏడాది తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ 'ఆహా' ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. వేలంటైన్స్ డే 2024 తర్వాతి రోజు ఫిబ్రవరి 15న ఈ సినిమాని ఓటీటీ స్ట్రీమింగ్‌కు రాబోతుంది. ఈ విషయాన్ని 'ఈటీవీ విన్' తమ సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో చూడని వారు ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని వాలెంటైన్స్ నైట్ చిత్రంను ఎంజాయ్ చేయొచ్చు.వాలెంటైన్స్ నైట్ సినిమా 2023 జనవరి 26న థియేటర్లలో రిలీజ్ అయింది. బడ్జెట్ పరంగా చిన్న మూవీగా కావడంతో.. పెద్దగా ప్రమోషన్లు కూడా చేయలేదు. దాంతో చాలా మందికి ఈ సినిమా రిలీజ్ అయిన విషయం కూడా తెలియదు. పాజిటివ్ టాక్ వచ్చినా ప్రమోషన్లు సరిగా నిర్వహించకపోవడం ఈ సినిమాకు మైనస్‌గా మారింది. అయితే ఓటీటీలో మంచి వ్యూస్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాలెంటైన్స్ నైట్ చిత్రంతో లవ్ స్టోరీతో పాటు సందేశాన్ని కూడా మేకర్స్ ఇచ్చారు. యువత జీవితాలపై డ్రగ్స్ ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయన్న అంశంను ఇందులో చూపించారు.




## 'మిస్టర్ బచ్చన్' నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల

'మాస్ మహారాజా' రవితేజ హిట్, ఫ్లాఫ్‌లతో సంబంధం లేకుండా సినిమా మీద సినిమా చేసుకుంటూ జెట్ వేగంతో దూసుకుపోతున్నారు. రవితేజ నటించిన 'ఈగల్' సినిమా తాజాగా విడుదలై థియేటర్లలో దూసుకుపోతుంది. ఈగల్ హిట్ ఎంజాయ్ చేస్తున్న రవితేజ.. అదే ఊపులో తన తదుపరి సినిమా 'మిస్టర్ బచ్చన్' షూటింగ్‌లో బిజీ అయిపోయారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా తాజాగా కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. నేడు 'వాలెంటైన్ డే' సందర్భంగా ఈ చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది.ప్రేమికుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ వదిలారు. రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్న రొమాంటిక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అయింది. 'రవితేజ గట్టిగానే పట్టుకున్నాడే' అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మిస్టర్ బచ్చన్‌కు 'నామ్ తో సునా హొగా' అనేది ట్యాగ్‌లైన్. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన లుక్‌తో కనిపించనున్నారని, ఆయన కెరీర్‌లో 'మిస్టర్ బచ్చన్' సినిమా ప్రత్యేకంగా అవుతుందని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు.




## పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు ను సత్కరించిన ఉదయగిరి ప్రాంత వాసులు

- ఘనంగా సత్కరించిన బిజెపి నాయకులు గంగవరపు సుబ్బారావు



**నెల్లూరు బ్యూరో, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఉదయగిరి ప్రాంత అభివృద్ధి ప్రదాత ముప్పవరపు వెంకయ్య నాయుడు కు పద్మ విభూషణ్ బిరుదుతో భారత ప్రభుత్వం సత్కరించడం పట్ల ఉదయగిరి ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బెంగళూరులోని రాజ్ భవన్ లో బుధవారం నాడు మాజీ కర్ణాటక ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ఉదయగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు గంగవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో ఉదయగిరి ప్రాంత వాసులు ముప్పవరపు వెంకయ్య నాయుడు ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉదయగిరి నియోజకవర్గ పరిస్థితులను ప్రతి పల్లె పల్లెను పేరు తో సహా అక్కడి ప్రస్తుత పరిస్తుతులను అడిగి తెలుసుకున్నారు. గత స్మృతులను అప్పటి నాయకులు విలువలతో కూడిన ఘటనలను నెమరు వేసుకున్నారు. అనంతరం గంగవరపు సుబ్బారావు మాట్లాడుతూ పెద్దలు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉదయగిరి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చేదోడు వాదోడుగా నిలిచారని అని కొనియాడారు. అంతేకాకుండా ఉదయగిరి ప్రాంతంలో ప్రతి పల్లెకూ కరెంటు సదుపాయాన్ని, నీటి చెరువులు ఏర్పాటు , రోడ్డు సౌకర్యాన్ని కల్పించారని గుర్తు చేశారు. అటువంటి నాయకుడు ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లను ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద అత్యధిక రోడ్ల అభివృద్ధికి సహకరించారన్నారు.అలాగే పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదలకు అనేక ఇల్లు మంజూరు చేశారని అన్నారు. ఉదయగిరి వింజమూరు మండలాల్లో 50 పడకల ఆస్పత్రుల్లో ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. అంతేకాకుండా నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని కొండాపురం మండలంలో చింతల దేవిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండవ అతిపెద్ద జాతీయ కామధేను బ్రీడింగ్ ప్రాజెక్టును తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలోనూ జిల్లాలోనూ అందించారని కొనియాడారు. అటువంటి ఆయనకు పద్మ విభూషణ్ తో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తు లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అత్యున్నతమైన స్థాయి కి ఎదిగి మన ఉదయగిరి కీర్తి పతాకాన్ని నాలుగు దిశల వ్యాపింప చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. భారత ప్రభుత్వం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కి ప్రకటించిన పద్మవిభూషణ్ మన ఉదయగిరి నియోజక వర్గ ప్రజలకి ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనల వెంకటేశ్వరరావు,మద్దినేని మోహన్ రావు, ఇడుమకంటి లక్ష్మి రెడ్డి, రెడ్లదిన్నె కేశవరావు, కురుగొండ్ల దామోదర్, కరణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డు అందుకున్న ఎస్సై బాజిరెడ్డి

**ప్రశంస పత్రంతో అభినందించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి**



**నెల్లూరు బ్యూరో, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా లోని జిల్లా పోలీసు కేంద్ర కార్యాలయంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నాడు జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉలవపాడు మండల ఎస్సై బాజిరెడ్డి విధుల్లో చూపించిన ప్రతిభను గుర్తించి అలాగే మండలంలో నేరాలు అదుపులో వివిధ కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి చేతులు మీదగా ప్రశంసా పత్రంతో అందుకున్నారు. అనంతరం ఎస్సై బాజిరెడ్డి ను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్సై బాజిరెడ్డి కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లాలో ని వివిధ పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**